క్లుప్తంగా

సిటీ ఎమ్మెల్యేగా భరత్‌రామ్‌ను గెలిపించండి



ఎన్నికల ప్రచారం చేస్తున్న భరత్‌రామ్ భార్య మోనా

రాజమహేంద్రవరం సిటీ: సిటీ ఎమ్మెల్యేగా భరత్‌రామ్‌ను గెలిపించాలని ఆయన భార్య మోనా ఓటర్లను కోరారు. నగరంలోని 1, 2, 8, 14, 50 డివిజన్లలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని ఈ ఐదేళ్లలో జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. తన భర్త, ఎంపీ భరత్‌రామ్ నగరంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో సీలింగ్ ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు.

నేడు విద్యుత్ అంతరాయం

రాజమహేంద్రవరం సిటీ: వార్షిక మరమ్మత్తులలో భాగంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు. ఉదయం 7 నుంచి 10 గంటల వరకూ వికాస్ నగర్, సాయి నగర్, శ్రీనివాస నగర్, జయశ్రీ గార్డెన్స్, కోకా భాస్కరమ్మ నగర్, పిల్లి వారి స్ట్రీట్, జేఎన్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుంది.

- ఉదయం 8 నుంచి 12 గంటల వరకూ నేతాజీ నగర్, జేఎల్‌బీ నగర్, బృందావన కాలనీ, ఏసీబీ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీ, బొమ్మూరు చెరువు, వెంకటగిరికొండ బాలాజీపేట సెంటర్ వరకూ, వెంకటేశ్వరానగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.

రేషన్ డీలర్‌కు ఐదేళ్ల జైలు

ఏలూరు (టూటౌన్): ఒంటరి మహిళను పెట్రోల్ పోసి చంపేస్తానని బెదిరించిన కేసులో నేరం రుజువు కావడంతో రేషన్ డీలర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ ఏలూరు ఐదో అదనపు జిల్లా జడ్జి, మహిళా కోర్టు న్యాయమూర్తి జి.రాజేశ్వరి గురువారం తీర్పు చెప్పారు. ఏపీపీ డీఈ రామాంజనేయులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన తూము రాఘవేంద్ర అవినాష్ బాబు రేషన్ డీలర్. అతడి డిపోలో రేషన్ సరకులు తీసుకోవడానికి వచ్చిన వివాహితతో పరిచయం పెంచుకున్నాడు. ఆమె సెల్ నంబర్ తీసుకుని తరచూ ఫోన్లు చేయడం ప్రారంభించాడు. ఆమె భర్తకు ఈ విషయం తెలియడంతో దంపతులకు విభేదాలు వచ్చాయి. దీంతో విడాకులు కూడా తీసుకున్నారు. ఆ మహిళ తాడేపల్లిగూడెంలోని తన సోదరుడి ఇంటిలో ఉంటూ ఒక బట్టలషాపులో సేల్స్‌గర్ల్‌గా చేరింది. ఇది తెలుసుకున్న రాఘవేంద్ర అవినాష్ బాబు తాడేపల్లిగూడెంలోని ఆ మహిళ వద్దకు వెళ్లి తన వల్లే కాపురం పోయిందని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. బాధిత మహిళ సోదరుడు, పెద్దల వద్ద ఆమెను వివాహం చేసుకుంటానని ఒప్పుకున్నాడు. బాధితురాలికి విడాకుల కారణంగా వచ్చిన రూ.మూడు లక్షలను తన వ్యాపారంలో పెట్టుబడి కోసం తీసుకున్నారు. వివాహం చేసుకోవాలని బాధితురాలు కోరగా పెట్రోల్ పోసి చంపేస్తానని ఆమెను బెదిరించారు. దీనిపై బాధితురాలు 2019 జూన్ 14న తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పటి ఎస్సై బి.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జడ్జి జి.రాజేశ్వరి తీర్పు వెలువరించారు. ఏపీపీ డీవీ రామాంజనేయులు ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించారు.

చోరీ కేసులో ఏడాది జైలు

ధవళేశ్వరం: చోరీ కేసులో ముద్దాయికి ఏడాది జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని ధవళేశ్వరం సీఐ జీవీ వినయమోహన్ తెలిపారు. 2017 జూన్ 23న ధవళేశ్వరం అగ్రహారంలోని ఒక ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై దాడి చేసి, బీరువాలోని నగలను దొంగ చోరీ చేశాడు. దీనిపై దర్యాప్తు చేసిన పోలీసులు పి.గన్నవరం మండలం మానేపల్లి గ్రామానికి చెందిన ఉండి శివ సుబ్రహ్మణ్యాన్ని నిందితుడిగా గుర్తించారు. అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదనల అనంతరం శివసుబ్రహ్మణానికి ఏడాది జైలు, రూ.2,500 జరిమానా విధిస్తూ జడ్జి పి.బాబు తీర్పునిచ్చారు. ఏపీపీ మహాలక్ష్మి వాదనలు వినిపించారు.

సినిమాలు

శ్యామల	గీతాంజలి మళ్లీ వచ్చింది
సూర్యమినీ	ఘోస్ట్ బస్టర్స్
సూర్యప్యాలెస్	గాడ్జిల్లా అండ్ కాంగ్, అభిగెయిల్
స్వామి	ది ఫ్యామిలీస్టార్
శివజ్యోతి	లవ్‌గురు
అనుశ్రీ	మంజుమ్మల్ బాయ్స్
రాజా	బడేమియా ఛోటేమియా
ఊర్వశి	రత్నం
రంభ	ఓంభీమ్‌బుష్
మేనక	టెనెంట్
అప్సర	టిల్లుస్క్వేర్
కుమారి	టిల్లుస్క్వేర్
నామవరం	
వీఎస్ మహల్	రత్నం
ధవళేశ్వరం	
మురళీకృష్ణ	గాడ్జిల్లా అండ్ కాంగ్
కడియం	
వెంకటసూర్య	రత్నం

నామినేషన్ల పర్వానికి తెర

- ప్రశాంతంగా పూర్తయిన కీలక ఘట్టం
- నేడు నామినేషన్ల పరిశీలన



భరత్‌రామ్ తరపున కమిషనర్‌కు నామినేషన్ పత్రాలు అందిస్తున్న మార్గాని సురేష్

రాజమహేంద్రవరం సిటీ: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ పూర్తయ్యింది. ఈనెల 18 నుంచి 25 వరకూ ప్రశాంతంగా ఈ కార్యక్రమం జరిగింది. రాజమహేంద్రవరం సిటీ నియోజక వర్గానికి సంబంధించి 20 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్ కుమార్ గురువారం తెలిపారు. వైఎస్సార్ సీపీ తరపున మార్గాని భరత్ రామ్ ఒక సెట్, ఆయన తరపున మార్గాని నాగేశ్వరరావు మరో సెట్ నామినేషన్లు వేశారు. తెలుగుదేశం తరపున ఆదిరెడ్డి శ్రీనివాస్, స్వతంత్ర అభ్యర్థిగా ఆదిరెడ్డి భవాని, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బోడా లక్ష్మీ వెంకట ప్రసన్న (బోడా వెంకట్), రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ తరపున మేడా శ్రీనివాస్ నామినేషన్ వేశారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ (టీడీపీ) తరపున ఆదిరెడ్డి వీర రాఘవమ్మ రెండో సెట్, జనవాహిని పార్టీ నుంచి వేముల గణేష్, బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) నుంచి పరమట సురేఖ రెండో సెట్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి యనమదల మోహన్ బాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి బోడా వెంకట లక్ష్మీ ప్రసన్న (బోడా వెంకట్) తరపున శిఖా బాలాజీ శర్మ, భారతీయ చైతన్య పార్టీ నుంచి వెలిగట్ల సుబ్రహ్మణ్యం, జై భారత్ నేషనల్ పార్టీ నుంచి బహదూర్ షా కృష్ణ చైతన్య, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తరపున మార్గాని సురేష్ నామినేషన్లు అందించారు. స్వతంత్ర అభ్యర్థిగా బేతాల వెంకటేశ్వరరావు నామినేషన్ వేశారు. మొత్తం వివిధ పార్టీలు, స్వతంత్రుల నుంచి అభ్యర్థుల తరపున 20 నామినేషన్లు దాఖలయ్యాయి.

రూరల్ నియోజకవర్గంలో..

రాజమహేంద్రవరం రూరల్: నియోజకవర్గంలో 23 నామినేషన్లు దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ తెలిపారు. చివరిరోజు గురువారం ఎనిమిది నామినేషన్లు వేశారన్నారు. వైఎస్సార్ సీపీ తరపున చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ రెండు సెట్లు నామినేషన్లు, చెల్లుబోయిన నరేన్, టీడీపీ నుంచి గోరంట్ల బుచ్చయ్య చౌదరి మూడు సెట్లు, గోరంట్ల రూనీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి బాలేపల్లి మురళీధర్ రెండుసెట్లు, భారతీయ చైతన్య యువజన పార్టీ నుంచి దుగ్గిరాల శ్రీదేవి రెండుసెట్లు, చల్లంగి నాగేశ్వరరావు, జై భారత్ పార్టీ నుంచి మన్నం రఘురామ్ రెండు సెట్లు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి వాసంశెట్టి చంద్రరావు, జై భీమారావు, భారత్ పార్టీ నుంచి గునిపే కిరణ్ కుమార్ రెండు సెట్లు, బీఎస్పీ నుంచి కొండపల్లి సూరిబాబు, స్వతంత్రులుగా బొద్దాపు శివవిష్ణు ప్రసాదరావు రెండు సెట్లు, చింతలపాటి పవన్ కుమార్, మానేల్లి బుచ్చయ్య నామినేషన్లు దాఖలు చేశారన్నారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన, ఈ నెల 27, 29వ తేదీలలో నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుందన్నారు.

మేలు చేశాం.. ఆశీర్వదించండి

- మంత్రి వేణుగోపాలకృష్ణ
- 27వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం



27వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): జగనన్న పాలనలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు మేలు జరిగిందని, మరింత మేలు జరగాలంటే వైఎస్సార్ సీపీని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ కోరారు. నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 27వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బట్టుంకి ప్రకాష్, సబ్బెళ్ల విజయదుర్గారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి వేణు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలు సమృద్ధిగా అందాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. గతంలో చంద్రబాబు ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి ఒక్కటీ నెరవేర్చిన దాఖలాలు లేవని గుర్తుచేశారు. ప్రజలను మోసం చేసేందుకు ప్రతిపక్ష నాయకులు ప్రయత్నం చేస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వలంటీర్ల ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుంటే చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, వారు పింఛన్లు పంపిణీ చేయకుండా ఉత్తర్వులు తీసుకువచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ మెరపల శ్యామలరావు, కనకాల రాజా, కొల్లి అప్పలరెడ్డి, వనము బుజ్జి, రాజు, కొల్లి నాని, మార్గాని చంటి బాబు, గుత్తుల భాస్కర్, కొల్లి దీపు, రాపర్తి శ్రీనివాస్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

నర్సరీ రైతులకు అండగా ఉంటాం

కడియం: నర్సరీ రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి, వైఎస్సార్ సీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ హామీ ఇచ్చారు. కడియం నర్సరీ రైతులు గురువారం నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పల్ల వెంకన్న నర్సరీ, పుల్లా ఆంజనేయులు నర్సరీ, శ్రీ సత్యదేవ నర్సరీ, ఎర్ర పెద్ద నర్సరీలను సందర్శించి, నిర్వాహకులు, రైతులు, కార్మికులను కలుసుకుని వారి సాదకబాధకాలు అడిగి తెలుసుకున్నారు. వేణు మాట్లాడుతూ కడియం నర్సరీలు మన రాష్ట్రానికి హరిత నిధులు వంటివన్నారు. ఉద్యాన నైపుణ్యానికి పర్యాయపదంగా ఈ ప్రాంతం పేరొందిందన్నారు. నర్సరీలకు నాటి ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఆయన బాటలో ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తూ రైతులకు అండగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు



సత్యదేవ నర్సరీలో నర్సరీ రైతులు, కార్మికులతో మాట్లాడుతున్న మంత్రి వేణు

యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, జేసీఎస్ చైర్మన్ తాడాల చక్రవర్తి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈలి గోపాలం, నర్సరీ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శివాజీ, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, అయినవిల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ తిరుమలశెట్టి శ్రీను, పార్టీ నాయకులు ఆరేటి వెంకట్రావు, బోడపాటి సత్తిబాబు, సలాది ప్రసాద్, చెల్లుబోయిన చంద్రరావు, ఉటూకూరి శైలజ, తిరుమలశెట్టి వాసు, ముత్యం జగదీష్, పంతం తాతాజీ, సాక కిరణ్ కుమార్, బాషా పాల్గొన్నారు.



శెట్టిబలిజ గౌడ సంఘీయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ భరత్‌రామ్

విశ్వ నగరంగా రాజమహేంద్రవరం

- కాశీ తరహాలో గోదావరి ఘాట్ల అభివృద్ధి
- ఎంపీ భరత్‌రామ్ ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో భాగంగా మైసూర్ బొండాలు వేస్తున్న ఎంపీ భరత్‌రామ్



బర్మా కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న భరత్ రామ్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక 1, 9, 50వ డివిజన్లలో గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇటువంటి సంక్షేమ పాలన అందలేదని, ఒక్క మన రాష్ట్రంలో జగనన్న మాత్రమే ఎంతో సమర్థవంతంగా అమలు చేశారని తెలిపారు. టీడీపీ చంద్రబాబు పార్టీ ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకోవడం తప్పిస్తే, సీఎంగా 14 ఏళ్లలో ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ చేసిందేమీ లేదన్నారు. తెలంగాణలో నివాసం ఉంటూ ఏపీలో రాజకీయ వ్యాపారాలు చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సిటీ ఎమ్మెల్యే భవాని ఈ ఐదేళ్లలో ఏమి చేశారో అడగాలని సూచించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరారు.

శెట్టిబలిజ గౌడ ఆత్మీయ సమావేశం

సీటీఆర్ఐ: గత లోక్‌సభ ఎన్నికలలో రాజమహేంద్రవరం ఎంపీగా టీడీపీ అభ్యర్థే గెలిస్తే మోరంపూడి జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ మంజూరయ్యేది కాదని ఎంపీ, వైఎస్సార్ సీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక 13వ డివిజన్ రామాలయం వీధిలో నిర్వహించిన శెట్టిబలిజ గౌడ సంఘీయుల ఆత్మీయ కలయికకు రాష్ట్ర శెట్టిబలిజ గౌడ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాల కాలం దాటినా రాజమండ్రి లోక్‌సభ స్థానంలో బీసీని నిలిపేందుకు ఏ ఒక్క పార్టీ ముందుకు రాలేదని, కానీ జగనన్న తనభుజం తట్టి ప్రోత్సహించడం, ప్రజలందరి ఆశీర్వాదంతో తను విజయం సాధించానన్నారు. సిటీ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే మరెంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మార్గాని సురేష్, రామకృష్ణ, రమణ, బాబూరావు, హరి, ముకుందరావు, రమణమ్మ, జి.దుర్గారావు, శ్రీను పాల్గొన్నారు.

సహిత విద్యాభివృద్ధికి మెరుగైన ప్రణాళిక



జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న డీఎస్ఈవో వాసుదేవరావు

కంబాలచెరువు: సహిత విద్యాభివృద్ధికి మెరుగైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు తెలిపారు. జిల్లా సమగ్రశిక్షా సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో సహిత విద్యా కార్యక్రమాలపై జిల్లా స్థాయి ఒకరోజు అవగాహన సదస్సును ప్రకాష్ నగర్ ధర్మంచర ఫంక్షన్ హాల్లో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎస్ఈవో వాసుదేవరావు మాట్లాడుతూ సహిత విద్యా విభాగాన్ని ఒక సేవగా భావించి ప్రతి పిల్లవానికి సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రధానోపాధ్యాయులందరూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వారిని సాధారణ విద్యార్థులుగా తీర్చిదిద్దాలన్నారు. సహిత విద్యావిభాగం ఉద్యోగులు ఎంతో ఓర్పుతో బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమానికి జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎస్.సుభాషిణి అధ్యక్షత వహించారు. స్టేట్ అబ్జర్వర్ రాధిక, రాజమహేంద్రవరం డివిజన్ డీవైఈవో ఈవీబీఎస్ నారాయణ, జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ కుమారి, జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ ఎస్.కనక బాబు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ప్రకాష్ బాబు

కంబాలచెరువు: జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు గురువారం జువనైల్ జస్టిస్ బోర్డు సభ్యులతో సమావేశమయ్యారు. చట్టంతో విభేదించిన బాలలతో ఎలా వ్యవహరించాలి, వారి హక్కులను పరిరక్షించేందుకు తీసుకునే చర్యలపై పలు సూచనలు చేశారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వలంటీర్ల పాత్రలను వివరించారు. అనంతరం పర్యవేక్షణ గృహంలోని వసతులను పరిశీలించి, అక్కడి బాలురతో మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్నారు. వారి సంక్షేమానికి సంబంధించి ఎలాంటి సమస్యలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. సమావేశంలో జువనైల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ సి.రమ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ పి.సూర్యప్రభావతి పాల్గొన్నారు. అలాగే 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.మాధురి వివిధ చిట్ ఫండ్స్ సంస్థలతో సమావేశమయ్యారు. జూన్ 29వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించుకొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజీయోగ్యమైన కేసులను గుర్తించి, ఆ జాబితాను జిల్లా న్యాయసేవాధికార సంస్థకు అందించాలన్నారు.

మర్యాదపూర్వకంగా..



బట్టుంకి ప్రకాష్, బాక్స్ ప్రసాద్‌లతో డాక్టర్ గూడూరి శ్రీనివాస్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ గురువారం మాజీ కార్పొరేటర్ బట్టుంకి ప్రకాష్, మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్, తోపుడు బండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు కనకాల రాజాలను మర్యాదపూర్వకంగా కలిశారు. బట్టుంకి ప్రకాష్ నివాసంలో గూడూరిని శాలువాతో సత్కరించారు. రాబోవు ఎన్నికలలో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని వారిని గూడూరి కోరారు.

నేడు వైశ్యా హాస్టల్ ప్రారంభం

ప్రకాశం నగర్: సెంట్రల్ జైల్ రోడ్డులోని టొయోటా షోరూం వెనుక నిర్మించిన శ్రీఘాకోళ్లపు సుబ్బారావు, శ్రీమతి నాగరత్నం వైశ్యా హాస్టల్‌ను శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకుడు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం, నాగరత్నం దంపతులు ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని హాస్టల్ అధ్యక్షుడు కోట్ల కనకేశ్వరావు గురువారం ప్రకటనలో తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తికి విరమణ ఉండదు



వెంకటరెడ్డి దంపతులను సత్కరిస్తున్న వీసీ పద్మరాజు, చిత్రంలో ముత్యాలు నాయుడు

రాజానగరం: ఉపాధ్యాయ ఉద్యోగానికి విరమణ ఉందని, కానీ ఆ వృత్తికి లేదని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె. పద్మరాజు అన్నారు. ఉపాధ్యాయుడు జీవనం సాగించినంత కాలం బోధనను కొనసాగించవచ్చన్నారు. శ్రీరామపురంలోని ఎయిడెడ్ పాఠశాలలో 38 ఏళ్ల ఉపాధ్యాయుడిగా సేవలందించి, వచ్చే నెలలో రిటైర్డ్ కాబోతున్న గొలుగూరి వెంకటరెడ్డిని సతీసమేతంగా స్థానిక జీఎస్ఎల్ ఆడిటోరియంలో గురువారం సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ వీసీ ఎం.ముత్యాలు నాయుడు మాట్లాడుతూ అందరి మన్ననలు అందుకుంటూ ఉద్యోగ విరమణ చేయడం అందరికీ సాధ్యం కాదన్నారు. చైతన్య విద్యాసంస్థల చైర్మన్, పూర్వపు ఎమ్మెల్సీ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్య రాజు) మాట్లాడుతూ సమాజానికి మార్గనిర్దేశకుడు ఉపాధ్యాయుడేనని, అందుకనే తల్లిదండ్రుల తరువాత స్థానాన్ని అందుకోగలుగుతున్నాడన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, మండలంలోని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు



కడియంలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

- డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు
- ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

రాజమహేంద్రవరం రూరల్: మలేరియా రహితంగా జిల్లాను తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల నివారణ, పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి గురువారం బొమ్మూరులోని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇంటా, బయట, నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దోమలు వ్యాప్తి చెందకుండా అరికట్టగలమన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా ప్రకటించి పరిశుభ్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సంధ్య, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటేశ్వరరావు, ఏపీడీమాలడిస్ట్ సుధీర్ బాబు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజానికి కృషి

కడియం: మలేరియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివశంకర్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వైద్య సిబ్బంది ఆసుపత్రి నుంచి కడియం బొబ్బిలి బ్రిడ్జి సెంటర్ వరకూ ర్యాలీ చేశారు. చుట్టుపక్కల నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమల వ్యాప్తి జరగదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎం.మణి జ్యోత్స్న, జి.స్వరూప, ఆరోగ్య విస్తరణాధికారి ఎం.రామకృష్ణ, కృష్ణకుమారి, ఉమాదేవి, విల్సన్ పాల్, మురళి, మూర్తి పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యండి



18వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి వేణు భార్య వరలక్ష్మి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాబోయే ఎన్నికలలో సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని మంత్రి వేణు భార్య వరలక్ష్మి ప్రజలను కోరారు. ఆమె గురువారం సాయంత్రం 18వ డివిజన్‌లో రాష్ట్ర ఎన్ఆర్‌డెక్యాప్ డైరెక్టర్ అంగాడి సత్యప్రియ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యేగా చెల్లుబోయిన వేణు, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరారు. సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మహిళలను లక్షాధికారులను చేశారన్నారు. కార్యక్రమంలో వాసంశెట్టి రాజగోపాల్, సింహాచలం, రాజమౌళి, దుంపా చంద్రారెడ్డి, షేక్ ఇమామ్, పడమటి కామరాజు, నాగమణి, కృష్ణవేణి, ఉటూకూరి శైలజ, మార్గాని చంటి బాబు పాల్గొన్నారు.